ప్రజాశక్తి
శుక్రవారం 4 ఆగస్టు 2023
5
విజయనగరం

విద్యాసంస్థల్లో ధర్మ ప్రచారం సరికాదు : జెవివి

విజయనగరం టౌన్ : విద్యాసంస్థల్లో సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దేవాలయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చేసిన ప్రకటనను ఖండిస్తున్నట్లు జెవివి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంవిఎన్ వెంకట్రావు , పి.రమణ ప్రభాత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 51 ఎహెచ్ ప్రకారం శాస్త్రీయ దృక్పథాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లో, విద్యార్థుల్లో ప్రచారం చేయాలని భారత రాజ్యాంగం ఘోషిస్తుంటే అదే రాజ్యాంగంపై ప్రమాణం చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి దానికి భిన్నంగా వ్యవహరించడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. కాకినాడ జిల్లా అన్నవరంలో ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభించి పాఠశాలల్లో కళాశాలలో సనాతన ధర్మ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించాల్సిన పాలకులు అశాస్త్రీయ భావాలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. మంత్రి తన నిర్ణయాన్ని మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు.

కబళించిన మృత్యువు

వారిద్దరూ ప్రాణస్నేహితులు... ఇద్దరూ కలిసి రాజాంలో డిగ్రీ చదువుకున్నారు. ఉత్తీర్ణులైన తర్వాత ఒకరు ఐటిఐ చదువుతుండగా, ఇంకొకరు రైల్వేలో ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిద్దరిలో ఒకరు ఇంటి నిర్మాణం చేపడుతుండగా, అతడికి సాయం చేద్దామని మిగతా మిత్రుడు వెళ్లాడు. ఇద్దరూ కలిసి ఇనుప చువ్వలను మేడపైకి తీసుకెళ్తుండగా, పక్కనే ఉన్న విద్యుత్ తీగల కు తగిలి షాక్‌కు గురై మృత్యువాత పడ్డారు. వారి కేకలు విని కాపాడేందుకు వెళ్లిన అంగన్‌వాడీ ఆయా సైతం కన్ను మూయడంతో అందరినీ కంట తడిపెట్టించింది. సంతకవిటి మండలం సోమన్నపేట గ్రామంలో గురువారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. విద్యుత్‌షాక్‌తో స్నేహితులైన పాండ్రంకి కేసరి(23) గంట్రెడ చంద్రశేఖర్(19), అంగన్వాడీ ఆయా దూబ రెయ్యమ్మ (53) ముగ్గురు అక్కడకక్కడే మతి చెందారు..

ప్రమాదానికి కారణమైన ఇంటిపై తీగలు

- విద్యుత్‌షాక్‌తో ఇద్దరు యువకులు, అంగన్‌వాడీ ఆయా మృతి
- భవన నిర్మాణ పనులు చేస్తుండగా ఘటన
- సోమన్నపేటలో విషాదం

కేసరి, చంద్రశేఖర్, రెయమ్మ మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

ప్రజాశక్తి-సంతకవిటి, రేగిడి

సోమన్నపేటకు చెందిన పాండ్రంకి కేసరి తండ్రి రామినాయుడు ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. భవన నిర్మాణ కార్మికులు వచ్చేలోగా ఇనుప చువ్వలను డాబాపై పెట్టేందుకు పాండ్రంకి కేసరి, తన స్నేహితుడు గండ్రేటి చంద్రశేఖర్ ప్రయత్నించారు. ఇంతలో ఆ ఇనుప చువ్వలు పక్కనే ఉన్న విద్యుత్ తీగలకు తగిలి ఇద్దరూ షాక్‌కు గురై కేకలు వేయడంతో ఆపక్కనే అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఆయా రెయ్యమ్మ రక్షించేందుకు వెళ్లింది. కేసరి, చంద్రశేఖర్ రక్షించబోయి ఆమె కూడా షాక్‌కు ముగ్గురూ అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు.

చంద్రశేఖర్ డిగ్రీ పూర్తి చేసి రాజాం ప్రైవేట్ ఐటిఐలో చదువుతుండగా, కేసరి డిగ్రీ పూర్తి చేసి రైల్వేలో జాబ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. బంగారు భవిష్యత్తు ఉన్న ఇద్దరు ప్రాణ స్నేహితులు అకాల మరణంతో ఆ రెండు కుటుంబాల రోదన వర్ణనాతీతం. కేసరి తండ్రి రామినాయుడు కూలి పనులు చేస్తూ కుమారుడిని చదివించాడు. తల్లి మూడేళ్ల క్రితం చనిపోయింది. చేతికంది వచ్చిన కుమారుడు మృతితో తండ్రి బోరున విలపిస్తున్నాడు. చంద్రశేఖర్ తండ్రి కేసరినాయుడు, తల్లి సూరిడమ్మ కూలిపనులు చేసుకుంటూ కుమారుడిని చదివించారు. కుమారుడి మృతితో కన్నీరుమున్నీ రవుతున్నారు. రెయ్యమ్మకు ఇద్దరు పిల్లలు. కొంతకాలం క్రితం భర్త విడిచిపెట్టడంతో ఒంటరిగానే ఉంటోంది.

కేసరి, చంద్రశేఖర్ (ఫైల్)

6 లక్షల మందికి సురక్ష సేవలు

జిఒలు ఇవ్వడం తప్ప చంద్రబాబు చేసిందేమిటి? : జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లాలో జగనన్న సురక్ష పథకం ద్వారా 6 లక్షల మంది సమస్యలను 11 అంశాల్లో పరిష్కరించామని జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక జెడ్‌పి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 98 లక్షలు మందికి ఈ పథకం ద్వారా సేవలు అందించారన్నారు. పారదర్శకంగా సురక్ష పథకం ద్వారా సేవలు అందించామన్నారు. అక్కడక్కడ చిన్న చిన్న తప్పులు ఉంటే వాటిని జగనన్నకు చెబుదాంకు ఫిర్యాదు చేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో తెలుగుదేశం నాయకులు చేపట్టిన బస్సు యాత్ర ప్రజలకు చెప్పింది ఏమి లేక సెల్ఫీ లకు పరిమితం అయ్యారని జెడ్‌పి ఛైర్మన్ అన్నారు. చంద్ర బాబు ప్రాజెక్టుల పర్యటనలో జిల్లాకు వచ్చి అన్నీ తానే చేశాను అని డబ్బా కొట్టుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. శంకుస్థాపనలు చేయడం, జీవోలు ఇవ్వడం తప్ప ఏ ప్రాజెక్ట్ పూర్తి చేశారో చెప్పాలన్నారు. గురజాడ విశ్వ విద్యాలయం, మెడికల్ కాలేజీలకు జీవోలు ఇచ్చారు తప్ప ఎందుకు పనులు చెయ్యలేదని ప్రశ్నించారు. తారక రామ తీర్థ సాగర్ ప్రాజెక్ట్ కోసం కోర్టు కెళ్లి స్టే తెచ్చి నిర్మాణం చేయకుండా ఆపింది తెలుగుదేశం పార్టీ కాదా అని ప్రశ్నించారు. నేడు మెడికల్ కాలేజీ, గిరిజన యూనివర్సిటీ, ఎయిర్‌పోర్టు స్థలం వద్దకు వెళ్లి సెల్ఫీ తీసుకోవాలని సూచించారు. బొబ్బిలి లో వ్యక్తి గత కారణాలు రీత్యా వాలంటీర్ ఆత్మహత్య ప్రయత్నం చేస్తే దానిని రాజకీయాలకు టిడిపి వారు ఉపయోగించుకోవడం సిగ్గుచేటన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్మన్

జగనన్న సురక్షతో సరికొత్త చరిత్ర

విజయనగరం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఒక చరిత్ర సృష్టించిందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులెవ్వరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందకుండా మిగిలిపోరాదన్న లక్ష్యంతో ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అర్హులను గుర్తించి అవసరమైన ధ్రువపత్రాలను ఉచితంగానే అందించామన్నారు. కేవలం ధ్రువీకరణ పత్రాలకే పరిమితం కాక.. సురక్షలో ప్రజలు తీసుకొచ్చిన ఇతర సమస్యలను సైతం పరిష్కరించే దిశగా నమోదు చేసుకున్నామని వివరించారు. సమావేశంలో వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేష్, జోనల్ ఇన్చార్జులు కృష్ణారావు, డాక్టర్ వివిఎస్ ప్రసాద్, ఎస్.బంగారు నాయుడు, ముద్దాడ మధు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు న్యాయం

బొబ్బిలి : జగనన్న సురక్షతో ప్రజలకు న్యాయం జరిగిందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. మిగిలిన అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. 11 రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న వారందరికి సర్టిఫికెట్లు పంపిణీ చేశామన్నారు. 9,958 ఇళ్లలో సర్వే చేయగా 45,569 మందికి సర్టిఫికెట్లు జారీ చేశామన్నారు. ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ప్రజలకు న్యాయం చేస్తున్న సిఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, జెసిఎస్ కన్వీనర్ రేజేటి విస్సు, కౌన్సిలర్ పి.ఉమా శంకర్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాల్సిందే

బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ నాయకులు

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామ్మోహనరావు

ప్రజాశక్తి-గజపతినగరం

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్‌యాత్ర నాలుగో రోజు గురువారం గజపతినగరం నుంచి ప్రారంభమై దత్తిరాజేరు మండలం, రామభద్రపురం మీదుగా బొబ్బిలికి చేరుకుంది. ఈ ప్రాంతాల్లో సంక్షేమ వసతి గృహాలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్ భవనాలు అధ్వానంగా ఉండడం, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో వెంటనే ప్రభుత్వం మెరుగుపర్చాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. అంతకుముందు గజపతినగరంలోని సాయిసిద్ధార్థ కళాశాల నుంచి ప్రారంభమైన సైకిల్‌యాత్రకు స్టేట్‌బ్యాంకు వద్ద విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. సైకిల్‌యాత్రకు డప్పు కళాకారులు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాము అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, పి.రామ్మోహన్, జిల్లా గర్ల్స్ కమిటీ కన్వీనర్ ఎం.సౌమ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బటన్ నొక్కడంపై ఉన్న శ్రద్ధ,విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంపై లేదన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు పరిస్థితి ఆధ్వానంగా మారిందని అన్నారు. విద్యార్థులకు చాలీ చాలని భోజనం పెడుతున్నారని. కాబట్టి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచి,వారి ఆకలి తీర్చాలని డిమాండ్ చేశారు. మరోపక్క ప్రభుత్వ విద్యా విధానాన్ని విద్యార్థులకు దూరం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి మోడీ మీద ప్రేమతో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తున్నారని దీని వలన రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారాంగాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కాలేజీలకు సొంత భవనాలను నిర్మించి, పాఠ్య పుస్తకాల, మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సైకిల్‌యాత్రకు సిఐటియు నాయకులు వి.లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి.శ్రీనివాస్, కౌలు రైతు సంఘం నాయకులు రాకోటి రాములు తదితరులు మద్దతు తెలిపారు.

సైకిల్ యాత్రకు ఘన స్వాగతం

బొబ్బిలి : ఎస్ఎఫ్ఐ చేపట్టిన మహాసంగ్రామ సైకిల్ యాత్రకు బొబ్బిలి ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.విజయగౌరి, జిల్లా నాయకులు ఎ.శ్రీనివాస్, పి.సత్యనారాయణ, బి.రమేష్, కె.కృష్ణదాసు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం, ఎస్ఎఫ్ఐ బొబ్బిలి నాయకులు వాసు, అహివ, మణికుమార్, డేవిడ్, హరిప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్, నాయకులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ సభ

సైకిల్ యాత్ర సందర్భంగా శుక్రవారం బొబ్బిలి పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం జంక్షన్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు మణికుమార్ చెప్పారు. బహిరంగ సభను జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు.

నెల్లిమర్ల ఎంపిపి రాజీనామా?

ప్రజాశక్తి-నెల్లిమర్ల

ఎంపిపి సుధారాణి

నెల్లిమర్ల ఎంపిపి అంబళ్ల సుధారాణి రాజీనామా చేసినట్లు మండలంలో విస్తృతంగా ప్రచారం సాగుతోంది. ఎంపిపి సుధారాణి, ఆమె భర్త, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహా మండలి సభ్యులు అంబళ్ల శ్రీరాములునాయుడు రాజీనామా చేసినట్లు తెలిసింది. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు వ్యవహార శైలి నచ్చక పదవికి, పార్టీకి రాజీనామాలు చేస్తున్నట్లు గురువారం ఎంపిపి దంపతులిద్దరూ పత్రాలను జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు ఇవ్వగా, తొందరపడవద్దని వారించినట్లు ప్రచారం సాగుతోంది. కొన్ని నెలలుగా ఎమ్మెల్యే, ఎంపిపి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పావులు కదిపి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఎంపిపి ప్రవేశపెట్టిన తీర్మానం సైతం ఆమోదం పొందకుండా అడ్డుతగిలారనే అసంతృప్తి కూడా ఉంది. అంతేకాకుండా ఎంపిపి భూముల వ్యవహారంలో ఎమ్మెల్యే వ్యతిరేకంగా పని చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

ఎమ్మెల్యే తమను పట్టించుకోవడం లేదని, సమస్యలు కూడా వినడం లేదని కొంతమంది సర్పంచులు అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. అయిన వారికి ఆకుల్లో, కాని వారికి కంచాల్లో అన్న చందంగా ఎమ్మెల్యే తీరుందని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

రెండో రోజుకు విద్యుత్తు ఉద్యోగుల దీక్షలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి విద్యుత్ ఉద్యగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు రెండు రోజుల రిలే నిరాహార దీక్షలో భాగంగా మహిళా ఉద్యోగులు గురువారం విజయనగరం విద్యుత్ భవన్ ముందు దీక్ష చేపట్టారు. విద్యుత్ ఉద్యోగుల జెఎసి ఛైర్మన్ డి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉద్యగులకు 45శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని, గ్రేడ్ 2 జెఎల్‌యం యు రెగ్యులర్ చేసి, చనిపోయిన వారి కుంటుంబాలను ఉద్యోగం ఇవ్వాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, ఇపిఎఫ్ వారికి జిపిఎఫ్ వర్తింపజేసి, పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జెఎసి నాయకులు త్రినాధరావు, ఎ.శశికళ, ఎం.నిర్మలమూర్తి, పి.సీతారామరాజు, ఎం. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయ ఎఒ అరెస్టు

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలన అధికారిగా పనిచేస్తున్న వెంకటరమణను వన్‌టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. పోలీసుశాఖలో పనిచేస్తున్న సిబ్బంది భద్రతా స్కీమ్ కింద రుణాలు తీసుకుని, మరణిస్తే ఆ మొత్తాన్ని చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ ఇటీవల మరణించిన ఇద్దరు కానిస్టేబుళ్ల కుటుంబాల నుంచి వెంకటరమణ రుణాలను రికవరీ చేసి, తన సొంత ఖాతాకు మళ్లించుకున్నట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టి, ఎఒతో చేతులు కలిపిన క్లర్కును కూడా అరెస్టుచేశారు.

ఎప్పటిలోగా సౌకర్యాలు కల్పిస్తారు?

జగనన్న లేఅవుట్లలో మౌలిక వసతులపై హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ దివాన్ ఆరా

జగనన్న కాలనీలో సౌకర్యాలపై ఆరాతీస్తున్న స్పెషల్ సెక్రటరీ దివాన్

ప్రజాశక్తి-బొబ్బిలి

జగనన్న లేఅవుట్లలో మౌలిక సౌకర్యాలు ఎప్పటిలోగా కల్పిస్తారని గృహనిర్మాణ శాఖాధికారులను ఆ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ ప్రశ్నించారు. మున్సిపాలిటీలోని పేదల కోసం ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో ఎప్పటిలోగా మౌలిక సౌకర్యాలు కల్పిస్తారని ప్రశ్నించారు. మౌలిక సౌకర్యాలు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని హౌసింగ్ డిఇ రత్నాకర్, ఎఇ సూర్యనారాయణ అన్నారు. విద్యుత్తు, తాగునీరు, రోడ్లు, కాలువలు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామన్నదొరవలస లేఅవుట్లలో నిర్మాణాలు నత్తనడకన సాగడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణాలు జాప్యంపై ప్రశ్నించగా పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో లేఅవుట్ ఉండడంతో నిర్మాణాల్లో జాప్యం జరుగుతుందని గృహ నిర్మాణ శాఖాధికారులు సమాధానం చెప్పారు. ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు విల్లింగ్ ఇచ్చారని చెప్పారు. జగనన్న లేఅవుట్లలో నిర్మాణాలు వేగవంతం చేసి పేదల సొంతింటి కలను సాకారం చేయాలని ప్రత్యేక కార్యదర్శి దివాన్ కోరారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ వి.శ్రీనివాస్, రూరల్ డిఇ పి.అప్పయ్య, మున్సిపల్ డిఇ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-గరివిడి

వరి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఆయిల్‌పామ్ లాంటి ఉద్యాన, ప్రత్యామ్నాయ పంటల సాగుపట్ల రైతులు దృష్టి పెట్టాలని జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. ఆయిల్‌పాం సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. మండలంలోని కొండపాలెంలో ఆయిల్‌పామ్ మెగా ప్లాంటేషన్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఉద్యానశాఖ, రాధికా వెజిటబుల్ ఆయిల్స్ ప్రయివేట్ లిమిటెట్ సహకారంతో రైతులకు శతశాతం రాయితీపై ఆయిల్‌పామ్ మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంటకు ధరలో కొద్దిగా హెచ్చుతగ్గులు ఉంటున్నప్పటికీ, నిరంతరం డిమాండ్ ఉంటుందన్నారు. మొక్కజొన్నకూ డిమాండ్ ఉందని, ప్రాసెసింగ్ ప్లాంటు కూడా ఏర్పాటు కానుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ జిల్లాలో 4320 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతోందని, మరో 1500 ఎకరాలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎవిఎస్‌వి జమదగ్ని మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 19 మండలాల్లో ప్రస్తుతం ఆయిల్‌పామ్ సాగవుతోందని, మరో 7 మండలాలకు విస్తరించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి వాకాడ శ్రీనివాసరావు, తహశీల్దార్ తాడ్డి గోవింద, ఎంపిడిఒ గొర్లె భాస్కరరావు, హార్టీకల్చర్ ఆఫీసర్ సిహెచ్ చంద్రశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో క్రీడా సంబరం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

మండలంలోని కిల్తంపాలెం వద్ద ఉన్న జవహర్ నవోదయ కేంద్రీయ విద్యాలయంలో క్రీడా సంబరం మొదలైంది. ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఆరు రాష్ట్రాల రీజనల్ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను నవోదయ విద్యాలయ సమితి విశ్రాంత డిప్యూటీ కమిషనర్ నాగిరెడ్డి ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నవోదయలో విద్యనభ్యసించడం వరంలాంటిదన్నారు. ఈ వరం అందరికీ దక్కదని చెప్పారు. నవోదయలో చదివిన 12 మంది విద్యార్థులు 2020లో ఐఎఎస్‌లుగా ఎంపికయ్యారని తెలిపారు. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ పోటీల్లో హైదరాబాద్ రీజియన్ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కేరళ, కర్నాటక, పాండిచ్చేరీ, యానాం రాష్ట్రాలకు చెందిన 77 జట్లు, పాల్గొన్నాయి. 424 మంది విద్యార్థులు బాల, బాలికల విభాగాల్లో వేర్వేరుగా పోటీపడ్డారు. ఇందులో విజేతలు వచ్చేనెల 9, 10, 11 తేదిల్లో బీహార్ రాష్ట్రం నలందలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఉమామహేశ్వరరావు

జెఎన్‌టియు రిజిస్ట్రార్‌గా జయసుమ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్థానిక జెఎన్‌టియుజి నూతన రిజిస్ట్రార్‌గా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రొఫెసర్ జయసుమ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జెఎన్‌టియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. వెంకటసుబ్బయ్య గురువారం ఆమెకు అందజేశారు. రిజిస్ట్రార్ జయసుమ ఈమేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు. యూనివర్సిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానని, అందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

సంక్షోభంలో వసతిగృహాలు

పాడైపోయిన మరుగుదొడ్లు, స్నానపుగదులు ● చాలీచాలని మెస్ ఛార్జీలతో ఇబ్బందులు

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. చాలీచాలని మెస్, కాస్మొటిక్ ఛార్జీలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. కొన్ని వసతిగృహాల్లో స్నానపుగదులు, మరుగుదొడ్లు పాడైపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యా సంస్థలకు వసతిగృహాలు చాలా దూరంగా ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంక్షేమ వసతిగృహాల్లో సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రజాశక్తి-బొబ్బిలి

మెస్ ఛార్జీలు పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1600, ప్రీ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1400 చొప్పున ప్రభుత్వం ఇస్తుంది. మెనూ ప్రభుత్వం మార్చినప్పటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచకపోవడంతో వసతిగృహ అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో విద్యార్థులకు మూడు పూటలు భోజనాలు పెట్టాల్సి ఉంది. ప్రీ మెట్రిక్ వసతి గృహాల్లో విద్యార్థులకు రెండు పూటలు మాత్రమే భోజనాలు పెట్టాలి. వీరికి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెడతారు. పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం లేకపోవడంతో హాస్టల్ నుంచి భోజనాలు కళాశాలలకు తీసుకుని వెళ్లాలి. పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు మూడు పూటలా భోజనం పెట్టాల్సి ఉండడంతో చాలీచాలని మెస్ ఛార్జీలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు సబ్బులు, నూనె, షాంపులు ధరలు పెరిగినా కాస్మొటిక్ ఛార్జీలు పెరగడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని విద్యార్థులు కోరుతున్నారు.

అధ్వానంగా..

వసతిగృహాల్లో మరుగుదొడ్లు, స్నానపుగదులు పాడైపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బొబ్బిలిలో ఉన్న ఎస్‌సి, ఎస్‌టి కళాశాల బాలుర వసతిగృహాల్లో మరుగుదొడ్లు, స్నానపుగదులు పూర్తి స్థాయిలో పని చేయడం లేదు. బాలికల హాస్టళ్లలో కూడా ఇదే పరిస్థితి ఉందని విద్యార్థులు వాపోతున్నారు.

విద్యా సంస్థలకు దూరంగా..

విద్యాసంస్థలకు దూరంగా వసతిగృహాలు ఉండడంతో రాకపోకలకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో ఉండే బిసి బాలుర కళాశాల వసతిగృహానికి సొంత భవనం లేదు. కోట సెంటర్లో అద్దె భవనంలో హాస్టల్ నడిచేది. గతేడాది బిసి కళాశాల బాలుర హాస్టల్‌ను భవనం యజమాని ఖాళీ చేయించడంతో పట్టణంలో అద్దె భవనాలు లేకపోవడంతో ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న కోమటిపల్లిలో హాస్టల్‌ను ఏర్పాటు చేశారు. కోమటిపల్లి నుంచి బొబ్బిలిలో కళాశాలలు, ఐటిఐకు వచ్చేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐటిఐ కాలనీ సమీపంలో బిసి ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. హాస్టల్ నుంచి కళాశాలలు, పాఠశాలలకు మూడు కిలోమీటర్ల దూరం నడుచుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి కోమటిపల్లిలో హాస్టల్‌ను బొబ్బిలి పట్టణానికి మార్చాలని, ఐటిఐ కాలనీలో ఉన్న మున్సిపల్ పాఠశాలను హైస్కూల్ స్థాయికి అప్ గ్రేడ్ చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రహరీ గోడ లేని ఎస్‌సి బాలుర కళాశాల వసతి గృహం

హాస్టల్ విద్యార్థులకు భోజనాలు పెడుతున్న సిబ్బంది

ప్రహరీ గోడ లేకపోవడంతో ఇబ్బందులు

గ్రోత్ సెంటర్ వద్ద ఉన్న ఎస్‌సి బాలుర కళాశాల హాస్టల్‌కు ప్రహరీ గోడ లేదు. ప్రహరీ గోడ లేకపోవడంతో హాస్టల్ పరిసర ప్రాంతాల్లోకి కుక్కలు, పశువులు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి ప్రహరీ నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని పలు పాఠశాలలను విద్యాశాఖాధికారులు ఎ.రాజ్ కుమార్, బి.పాపినాయుడు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పతివాడ ఉన్నత పాఠశాల, గొల్లపేట పేరాపురం ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం టోఫెల్ పరీక్షల నిర్వహణను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాడు-నేడు మండల జెఇ ఎ.వెంకటరమణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి ఎపిఎంగా శ్రీనివాసరావు

బొబ్బిలిరూరల్ : వైకెపి బొబ్బిలి మండల ఎపిఎంగా పి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన లేకరులతో మాట్లాడుతు తాను పాడేరులో పని చేస్తూ బదిలీ పై వచ్చానన్నారు. మండలంలో మహిళా స్వయం సహాయక సంఘాల్లో పొదుపు అప్పు చెల్లింపుల్లో అవగాహన తీసుకొచ్చి వారికి ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించడంలో కృషి చేస్తానన్నారు. అయనతోపాటు సిసిలు పాల్గొన్నారు.

తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు ప్రకాశ్ ఎంపిక

ప్రజాశక్తి-కొత్తవలస

ఈ నెల 16 నుండి 21వ తేదీ వరకు దక్షిణకొరియా దేశంలో జరిగే తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు ములపర్తి ప్రకాశరావు ఎంపికయ్యారు. కొత్తవలస మండలంలో కంటకాపల్లి గ్రామానికి చెందిన ములపర్తి ప్రకాశరావు తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరపున టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన ధ్రువపత్రాన్ని చీఫ్ కోచ్ పాండ్రంగి రుకమరరావు.. ప్రకాశరావుకు అందజేశారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-బొబ్బిలి

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు హెచ్చరించారు. పట్టణంలోని దిబ్బవీధి, యాతవీధి, మేదరబంద, గొల్లవీధి ప్రాంతాల్లో గురువారం పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం వార్డులలో చెత్త సేకరించాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. మేదరబంద నుంచి గొల్లవీధి వరకు కాలువలపై ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలు తొలగించిన వెంటనే వ్యర్థాలను బయటకు తరలించాలన్నారు.

వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలని మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ కోరారు. పట్టణంలో నూతనంగా నియమించిన వాలంటీర్లకు నియామక పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. వాలంటీర్లు బాధ్యతగా పని చేసి అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తొలగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బి.రమణమ్మ, పి.ఉమాశంకర్, వైసిపి నాయకులు డి.గోపి పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బందిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-బాడంగి

ఉపాధి హామీ కూలీల మరణానికి కారణమైన ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఎపిఒను సస్పెండ్ చేయాలని సిపిఎం నాయకులు సురేష్ గురువారం ఎంపిడిఒ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సక్రమంగా పర్యవేక్షణ చేయకుండా ఉపాధి పనులు పెట్టడం వల్ల ఇద్దరు కూలీలు విద్యుత్తుషాక్‌తో మరణించారని చెప్పారు. పనుల్లో నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

శ్రీవరి సాగుపై శిక్షణ

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

మండలంలోని మెట్టవలస ఆర్‌బికె వద్ద వ్యవసాయ సహాయకులకు శ్రీవరి సాగుపై ఎడి శ్యామసుందర్ గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవరి సాగు విధానంతో విత్తనం ఖర్చు తగ్గడంతోపాటుగా గాలి, వెలుతురు సరిగా తగిలి దుబ్బు, పిలక బలంగా తయారై ఎక్కువ వెన్నులు రావడానికి వీలుంటుందన్నారు. అనంతరం పొలంలో నాటే విధానంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు చోడవరపు విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ బిఎస్‌కెఎన్ పట్నాయక్

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని చిన్నదుంగాడలో పాఠశాలలో చేపడుతున్న నాడు-నేడు పనులను ఎంపిడిఒ బిఎస్‌కెఎన్ పట్నాయక్ గురువారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతా లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఇఒ పి.బాలభాస్కరరావు పాల్గొన్నారు.

బానాది సచివాలయ సిబ్బందితో సమీక్ష

బానాది గ్రామంలో సచివాలయ సిబ్బందితో ఎంపిడిఒ సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఈ నెలలో జగనన్న గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచి కర్రి యశోద, పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గడ్డిమందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామభద్రపురం

ఆరికతోట బిసి కాలనీకి చెందిన సురాల దాలినాయుడు (35) గడ్డి మందు తాగి మృతి చెందినట్లు ఎస్ఐ సురేంద్ర నాయుడు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. దాలినాయుడు మద్యానికి బానిస కావడంతో నిత్యం భార్యతో గొడవలు జరిగేవి. ఇదే గొడవ గత నెల 30న కూడా జరిగి క్షణికావేశంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగాడు. వెంటనే బాడంగి సిహెచ్‌సికి తరలించగా, ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆయన మృతిచెందాడు. దాలినాయుడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన సోదరుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-రేగిడి

మండలంలోని కోడిశ గ్రామానికి చెందిన పెడగాడ హరిబాబు(37) ఫ్యానుకు ఉరేసుకుని గురువారం మృతి చెందారు. భార్యాభర్తలు తగాదాలు కారణంగా భార్య భారతి పిల్లలతో పుట్టింటికి వెళ్లపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. హరిబాబు నిత్యం మద్యం సేవించి భార్యతో ఘర్షణ పడే వాడు. స్థానిక పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి ఎప్పటికీ కొలిక్కి రాకపోవడంతో సీతానగరం పోలీస్ స్టేషన్‌లో హరిబాబు భార్య భారతి ఫిర్యాదు చేసింది. అక్కడ కూడా కొలిక్కి రాకపోవడంతో భారతి తన ఇద్దరు ఆడపిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్థాపంతో మద్యం తాగి ఫ్యానుకు ఉరేసుకున్నాడు. ఎస్ఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-బొండపల్లి

లారీ డ్రైవర్ జగదీష్ యాదవ్ హత్య కేసులో ప్రధాన నిందితుడు సాలూరుకు చెందిన హరి ఈశ్వరరావును గురువారం అరెస్ట్ చేసినట్లు సిఐ లెంక అప్పలనాయుడు తెలిపారు. గురువారం బొండపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. హత్య కేసులో ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ హత్య కేసును ఛేదించిన బొండపల్లి, ఆంద్ర ఎస్ఐలు రవి, సిద్ధార్థకుమార్, సిబ్బందిని సిఐ అభినందించారు.

ఎత్తు బ్రిడ్జి వద్ద ఆధునికీకరణకు చర్యలు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

ఎత్తుబ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లా కేంద్రంలోని విశాఖ-విజయనగరం మార్గం ఎత్తు వంతెన వద్ద ఆధునికీకరణ పనుల నిమిత్తం సంబంధిత ప్రాంతాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి గురువారం పరిశీలించారు. ఇక్కడ సెంటర్ లైటింగ్‌తో పాటు సుందరీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు అధికారులతో చర్చించిన ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ శ్రీరాముల నాయుడు, డిప్యూటీ మేయర్ లయ యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కెఎల్ పురం వద్ద రూ.99 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పైప్ లైన్ పనులకు, 44,45 వ డివిజన్లలో రూ. 34 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ తాళ్ళపూడి సంతోషి కుమారి, సీనియర్ సిటిజన్స్ నాయకులు గిడుతూరి పైడితల్లి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లనాటి సమస్యలను కూడా ఎమ్మెల్యే పరిష్కరిస్తున్నారని తెలిపారు. మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, జోనల్ ఇన్చార్జిలు దూబే, కొసర నారాయణ, సైలాడ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

49వ డివిజన్‌లో గడప గడపకూ

49వ డివిజన్ 59వ సచివాలయ పరిధిలో గాజులరేగలోని గొల్ల వీధి ప్రాంతాల్లో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు, నగరంలో జరుగుతున్న అభివృద్ధి వంటి విషయాలను వివరిస్తూ స్థానిక సమస్యల పైన ఆరా తీస్తూ వాటి పరిష్కారానికి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

అటవీ శాఖ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగులు

బాధితులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వంగర

మండలంలో ఏనుగులు నష్టం కలిగించిన బాధితులను ఆదుకుంటామని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. బుధవారం అర్ధరాత్రి ఏనుగులు మండలంలోని మగ్గూరు నుంచి పక్క గ్రామం శివ్వాం చేరుకొని ఏనుగుతల వెంకటనాయుడు రేకులషెడ్‌లో ఉన్న 30 బస్తాల ధాన్యాన్ని, షెడ్‌ను ధ్వంసం చేశాయి. గురువారం ఘటనా స్థలానికి ఎమ్మెల్యే జోగులు చేరుకుని పరిశీలించారు. బాధితుడితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అటవీ శాఖ సిబ్బందితో మాట్లాడి ఏనుగులు అటవీ ప్రాంతానికి తరలివెళ్లేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, వైసిపి మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, వైస్ ఎంపిపి కిమిడి ఉమామహేశ్వరరావు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, సర్పంచ్ బి.లక్ష్మీనారాయణమ్మ, సత్యంనాయుడు, వెంకట అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం వైపు తరలివెళ్లిన ఏనుగులు

ఇంతవరకు వంగర మండలంలో సంచరించి బీభత్సం సృష్టించిన ఏనుగుల గుంపు గురువారం సాయంత్రం వీరఘట్టం మండలం వైపు వెళ్లింది. నాగావళి నదిని దాటుతూ పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం బిటివాడ వైపు వెళ్లినట్టు అధికారులు తెలియజేశారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-గజపతినగరం

గజపతినగరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. విజయవాడలో న్యాయవాది ఆదిశేషు విటల్ బాబుపై జరిగిన దాడిని ఖండిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి బిట్ర సూర్యారావు, తొత్తడి దేవుడుబాబు, తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య పంటల సాగుకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-వంగర

వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తుందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శ్రీనివాస పామ్ ఆయిల్ మిల్ సహకారంతో మండలంలోని శివ్వాంలో గురువారం మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పామాయిల్ సాగు విస్తీర్ణం పెరిగేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ రెండేళ్లుగా సబ్సిడీ రాలేదని, ప్రస్తుతం నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే సబ్సిడీ అందజేస్తామని తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించాలని, అందుబాటులో కాటా ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. అనంతరం రైతులకు పామాయిల్ మొక్కలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సురేష్ ముఖర్జీ, సిఇఒ మణిదీప్ కృష్ణ, మేనేజరు వీరబాబు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, హెచ్ఒ ఉమామహేశ్వరి, బి.వెంకట అప్పలనాయుడు పాల్గొన్నారు.

వంద శాతం ఇ-క్రాప్ చేయాలి

జెసి మయూర్ అశోక్

ప్రజాశక్తి-గరివిడి

వంద శాతం ఇ-క్రాప్ నమోదు చేయాలని సచివాలయ సిబ్బందిని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. గరివిడి మండలంలో ఆయన గురువారం పర్యటించారు. గెడ్డపువలస గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. వరి ఉబాలపై ఆరా తీశారు. ఎరువుల నిల్వలు, ఇ-క్రాప్, రీసర్వే, విత్తనాల సరఫరా, నీటి వనరులు తదితర అంశాలపై సిబ్బందిని ప్రశ్నించారు. ఇ-క్రాప్ నమోదులో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాని భూములపై ప్రశ్నించారు. వేసిన ప్రతి పంటా ఇ-క్రాప్ జరగాలని, అత్యంత పారదర్శకంగా, కచ్చితంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని జెసి ఆదేశించారు. ఈ పర్యటనలో తహశీల్దార్ తాడ్డి గోవింద, వ్యవసాయశాఖ ఎడి కోటేశ్వర్రావు, ఎఒ రఘునాథ్ పాల్గొన్నారు.

అన్న కేంటీన్ ప్రారంభం

అన్న కేంటీన్‌ను ప్రారంభిస్తున్న భరత్

ప్రజాశక్తి-శృంగవరపుకోట

పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా టిడిపి రాష్ట్ర నాయకులు కెబిఎ రాంప్రసాద్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన అన్న కేంటీన్‌ను గురువారం ఆ పార్టీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భరత్ ప్రారంభించారు. కోళ్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థం ఈ కేంటీన్‌ను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ పేదలకు పట్టెడన్నం పెడుతుంటే సిఎం జగన్ కుళ్లుకుంటున్నారని విమర్శించారు. 2024లో వైసిపికి గుణపాఠం చెబితే, టిడిపి అధికారంలోకి వచ్చాక మళ్లీ అన్న కేంటీన్లు పెట్టి పేదల ఆకలి తీరుస్తామన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ రానున్న కాలంలో మరిన్ని సేవలు నియోజకవర్గ ప్రజలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు పీలా శ్రీనివాసరావు, నాయకులు బీశెట్టి అరుణ, గొర్లె కన్నతల్లి, దేవుపల్లి ప్రభ, గనివాడ లక్ష్మి, గన్ను బంగారమ్మ, వార్డు మెంబర్లు పెదగాడ లక్ష్మి, గుడుపు నాగమణి, మండల అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపిపి నానిగిరి రమణాజీ పాల్గొన్నారు.

తల్లిపాలతో ఆరోగ్యం

ఆర్‌జెడి చిన్మయిదేవి

ప్రజాశక్తి-బొబ్బిలి

తల్లి పాలతో బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఆర్‌జెడి చిన్మయిదేవి అన్నారు. పట్టణంలోని రావువారివీధిలో జరిగిన పోషకార వారోత్సవాలలో ఆమె పాల్గొన్నారు. గర్భిణులకు శ్రీమంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలతో బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలకు తల్లిపాలు తప్పనిసరిగా పెట్టాలన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పోషకాహారం గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు అందించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిడిపిఒలు జె.విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్ అరుణ, ఎం.ఎస్.కెలు స్వాతి, వసుంధర, అంగన్వాడీ కార్యకర్తలు కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

రేగిడి : తల్లిపాలతోనే చిన్నారులకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వైస్ ఎంపిపి వి.జగన్మోహన్రావు, మండల విప్ మజ్జి శ్రీనివాసరావు, సర్పంచ్ బి.పట్టాభి అన్నారు. గురువారం సంకిలి ప్రాథమిక పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాలపై సంకిలి సెక్టార్ సూపర్వైజర్ జయ అవగాహన కల్పించారు. హెచ్ఎం పద్మ, అంగన్వాడి కార్యకర్తలు ఇందిర, శాంతి పాల్గొన్నారు.

మణిపూర్ సిఎం రాజీనామా చేయాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

మణిపూర్‌లో అల్లర్లను ప్రేరేపిస్తున్న సిఎం రాజీనామా చేయాలని పిసిసి సభ్యులు ముువ్వల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మణిపూర్ అల్లర్లకు వ్యతిరేకంగా పట్టణంలో గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో బిజెపి పాలకులు రెండు తెగల మధ్య గొడవలు పెట్టి అల్లర్లు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసమే మణిపూర్‌లో అల్లర్లు సృష్టించి మహిళలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. ప్రపంచ దేశాల్లో ఇండియా పరువు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు..

మణిపూర్ ఆందోళనపై సిబిఐ దర్యాప్తు చేయాలి

విజయనగరం టౌన్ : మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై సిబిఐ దర్యాప్తు జరపాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోగిశ రామ కృష్ణ డిమాండ్ చేసారు. గురువారం చిన్నపల్లి వారి వీధిలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్‌సి , ఎస్‌టిలపై అత్యాచారాలు, హత్యలు దాడులు జరుగు తున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కొప్పాడ పైడితల్లి, కార్యదర్శి కోరాడ నారాయణరావు మహిళా కార్యదర్శి గుడివాడ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

సత్యా కళాశాల విద్యార్థినికి గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-విజయనగరం

ఉత్తర ప్రదేశ్ లో నోయిడా జరుగుతున్న ఏషియన్ యూత్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 64 కేజీల జూనియర్ విభాగంలో సత్య కళాశాల విద్యార్థిని ఎస్. పల్లవి బంగారు పతకం, రెండు రజిత పతకాలు సాధించింది. స్నాచ్ లో 87 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 109 కేజీలు, మొత్తం 196 కేజీలు ఎత్తి బంగారు, వెండి పతకాలను సొంతం చేసుకుంది. ఈ సందర్భంగాకళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశిభూషణరావు పల్లవిని అభినందిస్తూ ధీర, సత్య విద్యాసంస్థల తరపున పల్లవికి పౌష్టికాహారం నిమిత్తం రూ.30వేలు నగదు సహాయం చేస్తున్నట్టు తెలిపారు. ఆ మొత్తాన్ని ఆమె బ్యాంకు అకౌంట్‌కు జమ చేశారు. అంతర్జాతీయ స్థాయిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు.

పిఎసిఎస్ ఛైర్మన్‌గా సత్యనారాయణ

పిఎసిఎస్ ఛైర్మన్ సత్యనారాయణను అభినందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని తాళ్ళపేటకు చెందిన వైసిపి నాయకులు వాళ్లె సత్యనారాయణ వెంపడాం పిఎసిఎస్ ఛైర్మన్‌గా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సహకారం, పిన్నింటి యల్లంనాయుడు ప్రోత్సాహంతో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తనపై ఉంచిన బాధ్యతను తూచ తప్పకుండా నిర్వర్తిస్తానన్నారు. రైతులకు సకాలంలో రుణాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. సత్యనారాయణకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి అత్తిలి వెంకట సత్యనారాయణ, డైరెక్టర్లు బొబ్బాది సూరినాయుడు, పతివాడ కన్నంనాయుడు, వైసిపి నాయకులు పిన్నింటి యల్లం నాయుడు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యవంతులే లక్ష్యం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

భావి తరాలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమనిమేయర్ విజయలక్ష్మి అన్నారు. తల్లీబిడ్డ శక్తిమంతంగా మారాలన్న గొప్ప లక్ష్యంతో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. గురువారం 11వ డివిజన్లోని అంగన్వాడీ కేంద్రానికి చేరుకుని తల్లి బిడ్డలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఒక్కొక్కరికీ సుమారు రూ.1010 విలువైన పోషకాహార కిట్లను అందజేశామన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి కోలగట్ల కృష్ణారావు, వెంపడాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం రూరల్ : జగనన్న సంపూర్ణ పోషణను సద్వియోగం చేసుకోవాలని కరుమజ్జి రాములప్పుడు పేర్కొన్నారు. గురువారం దుప్పాడ గ్రామ సచివాలయంలో జగనన్న సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ ఎం.అరుణ కుమారి, అంగన్ వాడీ కార్యకర్తలు వి.బుజ్జి, కె.పద్మ, వై.పద్మ, ఎ.గౌరీ పార్వతి, వైద్య సిబ్బంది రత్నకుమారి,స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

వేపాడ : తల్లీ బిడ్డా ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప లక్ష్యంతో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టారని చిన్న గుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు అన్నారు. సంపూర్ణ పోషణ కిట్లను గురువారం ఆయన గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి సి.హెచ్.శ్వేత, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్‌పి సీతారత్నం, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
IP 9/2023

Between :
Bhugatha Lakshamana Rao S/o Late Suryanarayana, aged about 42 years, Hindu Labour, resident of Modavalasa village, Denkada Mandalam, Vizianagaram District. ....Petitioner

And:
Thumma Ganesh and 46 Others ....Respondents

NOTICE TO RESPONDENTS

1. Thummu Ganesh son of Late Srinivasa Rao, Hindu, aged about 33 years, resident of Buchanna Koneru, south gattu, Vizianagaram Town and District. Ph. No. 9963469821
2. Thummu Sri Sri @ Prasad son of late Srinivasa Rao, Hindu, aged about 30 years, resident of Buchanna Koneru, south gattu, Town and District. Ph. NO. 9493034647, Vizianagaram
3. Boni Gurunadh @ Raja son of Late Venkata Rao, Hindu, aged about 42 years, r/o Santha Peta Chittivalasa, Thagarapuvalasa, Bheemuni patnam Mandal, Visakhapatnam District. Ph. No.9866485513
4. Guggirala Chandhu s/o not known, hindu, aged about 50 years, owner of Sai Ratna Juvellary,Thagarapuvalasa, Bheemunipatnam Mandal, Visakhapatnam District. Ph. No.9849777507
5. Bhugatha Eswara Rao s/o late Surayanarayana, Hindu, aged about years, r/o Modavalasa Village, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9866282821
6. Bhugatha Pharvathi w/o late Bangarraju, Hindu, aged about 48 years, r/o Modavalasa Village, Denkada Mandal, Vizianagaram District. Ph.No.9949175822
7. Lachubothu Pentamma w/o not known, Hindu, aged about 51 years, r/o Thaduthuru Village and post, Padmanabham Mandal, Visakhapatnam District. Ph. No.9618805041
8. Samkurubhaktha Srirama Murthy s/o Adinarayana, Hindu, aged about 42 years, r/o Budumuru Village and post, Laveeru Mandal, Srikakulam District. Ph. No.9959106229
9. Bhugatha Ramudu s/o Surayanarayana, Hindu, aged about 41 years, r/o Modavalasa Village, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9949264128
10. Maddila Sujatha w/o not known to the petitioner, Hindu, aged about 35 years, r/o Yarakala Veedhi, near nagavamshyam kalyana mandapam, Vizianagaram town and District Ph. No.9949175822.
11. Bhugatha Harsha s/o Eswara Rao, Hindu, aged about 30 years, r/o Modavalasa Village, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9866282821
12. Nalli Padma w/o Adinarayana, Hindu, aged about 40 years, r/o Budumuru Village and post, Laveeru Mandal, Srikakulam District. Ph. No.9550717838, 7981913767
13. Hechiralla Padma w/o late Srinu, Hindu, aged about 30 years, r/o Keshavadhasu Puram (Bheru Peta) Village, Pondhuru Mandal, Srikakulam District. Ph. No.8374007507
14. Kanakala Srinu s/o Narayanappadu, Hindu, aged about 35 years, r/o Lingalavalasa Village, Polipalli post, Bhogapuram Mandal, Vizianagaram District. Ph. No.9849986209
15. Bhugatha Ravi Chandra Sekhar s/o late Ramana, Hindu, aged about 32 years, r/o Konda paina, Padmanabham Village and post, Padmanabham Mandal, Visakhapatnam District. Ph. No.8790286346
16. Polubothu Padma s/o Mahesh, Hindu, aged about 30 years, r/o Padmanabham Village and post, Padmanabham Mandal, Visakhapatnam District. Ph. No.9121187296
17. Thalada Bhavani w/o Ramu Naidu, Hindu, aged about 47 years, r/o Padmanabham Village and post, Padmanabham Mandal, Visakhapatnam District. Ph. No.9154622358
18. Thalada Appala Naidu s/o Pydi Naidu, Hindu, aged about 32 years, r/o Padmanabham Village and post, Padmanabham Mandal, Visakhapatnam District. Ph. No.9182746112
19. Namala Santoshi w/o late Ramu Naidu, Hindu, aged about 31 years, r/o Archukunipalam Village, Padmanabham post, Padmanabham Mandal, Visakhapatnam District. Ph. No.6305633155.
20. Kalla Ramu Naidu w/o Rama Rao, Hindu, aged about 37 years, r/o Vilasukuni palam Village and post, Padmanabham Mandal, Visakhapatnam District. Ph. No.8247793867
21. Kanakala Raghu @ Bangaru Naidu s/o Chinna Ramana, Hindu, aged about 31 years, r/o Krishna Puram Village, Padmanabham Mandal, Visakhapatnam District. Ph.No.8096363564
22. Kalla Ramasurappadu s/o Narayana, Hindu, aged about 42 years, r/o Kondayya Palam village, Modavalasa post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9885384726
23. Yenninti Papu Naidu s/o Late Atchanna, Hindu, aged about 41 years, r/o Kondayya Palam Village, Modavalasa post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9966214404
24. Yernninti Lakshmi Naidu s/o Appala Naidu, Hindu, aged about 40 years, r/o Kondayya Palam Village, Modavalasa post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.7997793723
25. Mukundha Venkata Guru Naidu s/o Sanyasi, Hindu, aged about 40 years, r/o Kondayya Palam Village, Modavalasa post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.8008379705
26. Kalla Sanyasi Naidu s/o Pydinaidu, Hindu, aged about 35 years, r/o Sinagabhanda Village and post Bheemunipatnam Mandal, Visakhapatnam District. Ph. No.8500641402
27. Yernninti Pydisetty @ Pydayya s/o Peddayya, Hindu, aged about 27 years, r/o Kondayya Palam Village, Modavalasa post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9160789538
28. Yernninti Pydappadu s/o Palakrishna, Hindu, aged about 48years, r/o Kondayya Palam Village, Modavalasa post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9963817604
29. Yenninti Atchayyamma w/o Abadham, Hindu, aged about 65 years, r/o Kondayya Palam Village, Modavalasa post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.7702784434
30. Kanakala Suri Babu s/o Yellam Naidu, Hindu, aged about 40 years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9959928060
31. Kanakala Srinu @ Thavudu s/o late Rama Suri, Hindu, aged about Village and post, Denkada Mandal, 33 years, r/o Modavalas Vizianagaram District. Ph. No.8106105466
32. Kanakala Satyanarayana s/o Atchanna, Hindu, aged about 43 years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9959785806
33. Kanakala Suri Babu s/o late Thavudu, Hindu, aged about 28 years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9949173489
34. Kanakala Lakshmi s/o late Thavudu, Hindu, aged about 60 years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9949173484
35. Kanakala Satyanarayan s/o late Thavudu, Hindu, aged about years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.767217767
36. Kanakala Pydiraju s/o Satyanarayana, Hindu, aged about 36 years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No. 767217767
37. Kanakala Ramana s/o Appala Naidu @ Potti Suri, Hindu, aged about 33 years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9666648706
38. Kanakala Mohini w/o Appalanarasayya, Hindu, aged about 45 years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9966452910
39. Kanakala Rama Rao s/o Surappadu, Hindu, aged about 38 years, r/o Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.7799392958
40. Boni Thata Rao s/o Appala Naidu, Hindu, aged about 35 years, r/o C/O Mukunda Kondamma, Lingalavalasa Village, Polipalli post, Bhogapuram Mandal, Vizianagaram District. Ph. No.8008198392
41. Yernninti Ramana s/o Atchanna, Hindu, aged about 45 years, r/o Kondayya Palam Village, Modavalasa post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9849486922
42. Appurubukhata Appalakonda s/o late Sanyasappudu, Hindu, aged about 48 years, r/o Apparubhodu Kallalu, Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.7893623383
43. Appurubukhata Pentamma w/o late Saryanarayana, Hindu, aged about 52 years, r/o Apparubhodu Kallalu, Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9052894622
44. Appurubukhata Bangaramma w/o late Sanyasappadu, Hindu, aged about years, r/o Apparubhodu Kallalu, Modavalasa Village and post, Denkada Mandal, Vizianagaram District. Ph. No.9052894622
45. Karri Shambasiva reddy s/o late Satti reddy, Hindu, aged about 57 years, r/o Ramannnapeta, near Sai ravindra School, Thagarapuvalasa Village, Bheemuni Patnam Mandal, Visakhapatnam District. Ph. No.9440809999
46. Chilluru Chinni s/o Krishna, Hindu, aged about 37 years, r/o Dhakamarri Village, Bheemunipatnam Mandal, Visakhapatnam District. Ph. No. 8919999823.
47. Kalla venkata rao S/o Sanyasi, Hindu, age about 42 years, Singabanda vill & Post, Bhimilli Mandal, Visakhapatnam-Dist

పై నెంబరు ఐ.పి.9/2023లో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్లు వద్ద నుండి ఋణములు తీసుకొని దరిమిల దివాలా తీసినందున అందుకు పిటిషనరు ఇన్ సాల్వెంట్ పర్సన్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై వ్యాజ్యము దాఖలు చేయగా సదరు వ్యాజ్యము తే 17-8-2023దిన వాయిదా వేసినారు. కావున అందుకు ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల **పై కోర్టులో తే 17-08-2023దిన ఉదయం గం॥ 10-30 గం॥**లకు హాజరు అయి వారి ఆక్షేపణలు ఇందుమూలంగా తెలియపరుచుకొనవలసినదిగా చేయడమైనది.

బై కోర్టు ఆర్డర్

CH. Praveen Raju
Advocate, Vizianagaram
Cell: 9966896047